క్రికెట్ టోర్నీ ప్రారంభం


క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: శివరాత్రిని పురస్కరించుకొని మల్లాపూర్ శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల చాందిని క్రికెట్ టోర్నీని స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1959లో స్థాపించిన శాంతియూత్ క్లబ్ 65 ఏళ్లుగా క్రీడాలను ప్రోత్సహిస్తూ ఎంతోమంది క్రీడాకారులను తయారు చేస్తున్నందుకు క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, సలహాదారులు పీఆర్. ప్రవీణ్, నిర్వాహకులు రాజేష్, ఎస్వీ.శశి, రఘు, సంపత్, శ్రీనివాస్, మేఘరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంను కలిసిన ఐఎన్‌టీయూసీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు


ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన ఐఎన్‌టీయూసీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎ.జయరాంరెడ్డి

కుషాయిగూడ: టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను శనివారం ఇండియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.జయరాంరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేస్తున్న పలు అంశాలపై ఆయనతో చర్చించారు. కార్యక్రమంలో సైకిలాబ్‌రెడ్డి, సునీల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా రాజుగౌడ్



మల్లాపూర్: మల్లాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా మల్లికార్జున్ నగర్ కాలనీకి చెందిన మక్తాల బాలరాజ్‌గౌడ్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బుడిగే బాలయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా దంతురి కిషన్‌గౌడ్, డైరెక్టర్లుగా ఎ.ధనుంజయ్యగౌడ్, టీ.యాదగిరి గౌడ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు మక్తాల బాలరాజ్‌గౌడ్ మాట్లాడారు. గీత పారిశ్రామిక సహకారం సంఘం సభ్యుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

ఆకట్టుకున్న భరత నాట్యం



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వాగ్దేవి నృత్యక్షేత్ర గురువు ఆశ్రిత, కృష్ణప్రియ శిష్య బృందంచే నిర్వహించిన భరత నాట్యం ఆకట్టుకుంది. పలువురు కళాకారులు పాల్గొన్నారు.

భాష్యంలో స్పోర్ట్స్ మీట్



గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని భాష్యం స్కూల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్కూల్ సీఈవో చైతన్య, జెడ్ఈవో మార్కెండేయులు హాజరై ప్రారంభించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండగపై సమీక్ష


ముస్లిం మత పెద్దలతో సమావేశమైన కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: రాబోయే రంజాన్ పండగ ఏర్పాట్లపై శనివారం కార్పొరేటర్ ప్రభుదాస్ ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని మసీదులను ఆయన సందర్శించి వసతులను పరిశీలించారు. మసీదుల వద్ద అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. వీధి దీపాల ఏర్పాటు, శానిటేషన్‌తో పాటు పలు వసతులను కల్పించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో అలీమొద్దీన్, నిస్సార్, అయుజుద్దీన్, షకీల్, సలీం, ముజాహిద్, అస్గర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు కాంగ్రెస్ నాయకులు

ఘట్‌కేసర్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బహిరంగ సభకు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. అంతకుముందు కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మశ్చేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజ్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులుయాదవ్, నార్ల మల్లేశ్ యాదవ్, జంగారెడ్డి, బాల్‌రెడ్డి, దేవేందర్‌ముదిరాజ్, కార్తీక్ యాదవ్, సుధాకర్ పాల్గొన్నారు.

తవ్వేశారు.. వదిలేశారు..

- 45 రోజులుగా మూసుకుపోయిన ఎన్‌టీఆర్‌నగర్ ప్రధాన రోడ్డు
- దెబ్బతిన్న మంచినీటి పైప్‌లైన్‌కు తాత్కాలిక మరమ్మతులు
- కలుషితమవుతున్న తాగునీరు

కుషాయిగూడ: అభివృద్ధి పనుల పేరుతో రోడ్డు తవ్వేసి వదిలేశారు. డ్రైనేజీ నిర్మాణానికి తవ్వకాలు చేస్తున్న క్రమంలో మంచినీటి పైప్‌లైన్ పగిలింది. దీంతో గత 45 రోజులుగా కాలనీకి వెళ్లే మార్గం మూసుకుపోవడంతో పాటుగా కలుషిత మంచినీటి సరఫరాతో ఎన్‌టీఆర్‌నగర్ కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యాడు.


మూసుకుపోయిన ఎన్‌టీఆర్‌నగర్ వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం




నిలిచిపోయిన డ్రైనేజీ నిర్మాణం పనులతో ఇబ్బందులు

మంచినీరు కలుషితం..

మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ ఎన్‌టీఆర్‌నగర్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం కోసం రెండు నెలల క్రితం తవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో మంచినీటి పైప్‌లైన్ పగిలిపోయి మంచినీరు కలుషితమైంది. విషయం తెలిసిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. కానీ ఫలితం లేకుండా పోయింది. మురుగునీరు మంచినీటి పైప్‌లైన్‌లో చేరి ఎన్‌టీఆర్‌నగర్ కాలనీ వాసులకు నిత్యం కలుషిత మంచినీరు సరఫరా అవుతోంది. నెల రోజులకు పైగా కలుషిత జలాలతో ఇబ్బందులు పడుతున్నామంటూ కాలనీవాసులు వాపోతున్నారు.

మూసుకుపోయిన ప్రధాన మార్గం..

డ్రైనేజీ పనుల నిమిత్తం చేపట్టిన తవ్వకాల మూలంగా ఎన్‌టీఆర్‌నగర్‌కు వెళ్లే ప్రధాన మార్గం మూసుకుపోయింది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పిల్ల దారివెంట వెళ్తూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కార్లు, భారీ వాహనాలు వచ్చే అవకాశం లేకపోవడంతో నర్సింహ్మనగర్ కాలనీ మీదుగా రాకపోకలు సాగిస్తున్నామని కాలనీవాసులు అంటున్నారు. అధికారులు స్పందించి తీవ్రరూపం దాల్చిన ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని ఎన్‌టీఆర్‌నగర్ కాలనీవాసులు వేడుకుంటున్నారు.

ఇక మూసీలో శుద్ధి నీరు..



ఉప్పల్ నల్ల చెరువు వద్ద నిర్మించిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. మూసిలో ఎలాంటి మురుగు, కలుషిత నీరు కలవకుండా అన్ని కాలనీలు, బస్తీల నుంచి వచ్చే మురుగు నీటిని శుద్ధి చేసి మూసిలోకి వదలాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి తెలపగానే సభకు పెద్దఎత్తున హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. – ఉప్పల్



20 నుంచి మహిళలకు ఉచిత శిక్షణ

కుషాయిగూడ: కుషాయిగూడలోని ప్రో ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, అభయ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి మహిళలకు ఆధునాతన టైలరింగ్, డిజిటల్ మీడియాలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ అధ్యక్షురాలు ధీరం ఉష శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 15 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని, ఆసక్తి గల మహిళలు ఫోన్: 89782 08945 నంబరులో సంప్రదించాలని ఆమె కోరారు.

కైలాసగిరిలో పూజలు


కైలాసగిరిలో పూజల్లో మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

కుషాయిగూడ: శివరాత్రి సందర్భంగా శనివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, కైలాసగిరిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయనను ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జలగం వెంకటేష్, పోలేపాక అంజయ్య, సముద్రాల కృష్ణమూర్తి, యాదగిరి మేరు తదితరులు పాల్గొన్నారు.

సత్కారం



మల్లాపూర్: నాచారం డివిజన్ భవానీనగర్‌కాలనీ అధ్యక్షుడిగా రాగిరి మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం నాచారం ప్రాంతానికి చెందిన పలువురు నేతలు మల్లెల నర్సింగ్‌రావు, రవీందర్‌రావు, అంజి, సంతోష్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించి అంబేడ్కర్ చిత్ర పటాన్ని బహూకరించారు.

వివక్ష లేనప్పుడే మహిళా సాధికారత సాధ్యం


మహిళలను సత్కరిస్తున్న ఈటల జమున

అల్వాల్: సమాజంలో వివక్ష లేనప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని మాజీ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. అల్వాల్‌లోని అంజనాపురి కాలనీలో బీజేపీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మోయ సుజాత ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున హాజరై స్థానిక కాలనీలోని మహిళలను శాలువాలతో సత్కరించారు. బీజేపీ నాయకులు దుండగుల వెంకటేష్, మల్లిఖార్జున్‌యాదవ్, అజయ్‌రెడ్డి, ప్రదీప్, గోపి, కాలనీవాసులు గోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి సహకారం అందజేస్తా


ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శివసాయినగర్ ఫేస్‌-3 కాలనీవాసులు


విఘ్నేశ్వర ఆలయంలో ఎమ్మెల్యేకు ఆశీర్వచనం అందజేస్తున్న పురోహితులు

కుషాయిగూడ: శివసాయినగర్ ఫేస్‌-3 కాలనీ అభివృద్ధికి సహకారం అందజేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు శనివారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం లభించేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో సీసీఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, విజయ, మాధవి, ఈశ్వర్‌రెడ్డి, కృష్ణ, రాము, సంతోష్, సుజాత, భగవంతమ్మ, మహేశ్వరి, సుజాత పాల్గొన్నారు.

విఘ్నేశ్వర ఆలయంలో పూజల్లో ఎమ్మెల్యే

కుషాయిగూడ: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి సందర్శించారు. ఫేజ్‌-2లోని విఘ్నేశ్వర ఆలయంలో జరిగిన శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీల ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, ఈశ్వర్‌నాయుడు, రాజాచారి, రమేష్, శివాజీ, జలగం వెంకటేష్ పాల్గొన్నారు.

గొర్రెల, మేకల కార్పొరేషన్‌లో కురుమలకు ప్రాధాన్యమివ్వాలి



మల్లాపూర్: గొర్రెల, మేకల కార్పొరేషన్‌లో కురుమలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ శనివారం మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు చౌదరిపల్లి పర్వతాలు తన బయోడెటాను అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో కురుమ సంఘం ప్రతినిధులు సీతాల వీరస్వామి కురుమ, జెట్ట శ్రీశైలం కురుమ, శ్రీశైలం కురుమ, లక్ష్మయ్య కురుమ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేద్దాం



బోడుప్పల్: చిన్నతనం నుంచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేద్దామని బచ్‌పన్ ఏహెచ్‌పీఎస్ రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో శనివారం జరిగిన బచ్‌పన్ యూకేజీ స్నాతకోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో ముందడుగు వేయాలన్నారు. చిన్నారులు ముద్దు ముద్దు మాటలతో అబ్బురపరిచే విధంగా తమ సందేశాన్ని అందించారన్నారు. విద్యార్థులు పోటా పోటీగా తమ వాక్చాతుర్యాన్ని కనబర్చారని, ఇది వారు భావి భారత పౌరులుగా ఎదిగేందుకు తొలిమెట్టు అన్నారు. విద్యార్థులను కేవలం చదువుకే పరిమితం కాకుండా ఆటలు, పాటలు, నృత్యం, భాష పటుత్వం కలిగి ఉండే విధంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ రూపారెడ్డి, ఆపరేషన్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు నళిని జయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి


బాలాజీనగర్‌లో వేస్తున్న మట్టిరోడ్డు

బోడుప్పల్: సమాజాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని బీఆర్‌ఎస్ 15వ డివిజన్ ఇన్‌చార్జి సిగురు రేణుక రవికుమార్ అన్నారు. బాలాజీనగర్ రోడ్డు అధ్వానంగా ఉండటంతో స్థానికుల వినతి మేరకు ఆమె రూ.50 వేల సొంత నిధులతో మట్టి రోడ్డు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ డివిజన్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నడవడమే కష్టంగా ఉందన్నారు. బాలాజీనగర్‌లో రోడ్డు అధ్వానంగా ఉండటంతో స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వారి అభ్యర్థన మేరకు మట్టి రోడ్డు వేయించినట్లు తెలిపారు. ప్రతి పనికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా సొంత నిధులతో చిన్న చిన్న పనులు చేసుకోవాలన్నారు.

11న స్వరరాగ సమ్మేళనం

మల్కాజిగిరి: 11వ తేదీన స్వరరాగ సమ్మేళనం పేరుతో సంగీత కచేరి ఏర్పాటు చేస్తున్నామని జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్‌వీ చెన్నారావు అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం బృందావన్ గార్డెన్స్‌లో సాయంత్రం 3 నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు కళారత్న డీవీ మోహన్‌కృష్ణ, సంగీత దర్శకుడు, నంది అవార్డు గ్రహీత వినోద్‌బాబు బృందంచే శాస్త్రీయ సంగీతం, సినీ చిత్ర మధురగీతాలాపన జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని మాజీ మంత్రి బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ ప్రారంభిస్తారని, కళాభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వినోద్‌బాబు, గాయకుడు సురేష్, సంఘం నాయకులు శ్రీనివాసరావు, పి.నాగేష్, హనుమంతు, హుస్సేన్ సాహెబ్, శంకర్, రామక్రిష్ణ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న చెన్నారావు తదితరులు

కాంగ్రెస్‌లోకి మేడ్చల్ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నాయకులు

మేడ్చల్: సీఎం రేవంత్‌రెడ్డి మేడ్చల్ పర్యటన సందర్భంగా మేడ్చల్ బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మేడ్చల్ జెడ్పీటీసీ శైలజ, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు విజయానంద్‌రెడ్డి, శ్రీరంగవరం ఎంపీటీసీ ప్రకాశ్, మేడ్చల్ మున్సిపల్ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, నాయకులు రాఘవేందర్‌గౌడ్, రవి ముదిరాజ్, వివిధ మండలాల నాయకులు, కార్పొరేషన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడానికి గుండ్లపోచంపల్లి వద్ద నిర్వహించిన సభా వేదిక వద్దకు వచ్చారు. వేదిక కుడి భాగంలో వారిని ప్రత్యేకంగా కూర్చోబెట్టారు. సీఎం రాక ఆలస్యం కావడంతో ఆయన నేరుగా వచ్చి ప్రసంగం చేసి వెళ్లిపోయారు. సీఎం వెళ్లిపోయాక మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్ వారిని పార్టీలో చేర్చుకున్నారు. దీంతో సీఎం చేతులమీదుగా పార్టీ కండువా కప్పుకోవాలని భావించి జంపింగ్ బ్యాచ్‌కు నిరాశ తప్పలేదు.

బాల్యం నుంచే లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి


భవన్స్ వివేకానంద కళాశాల వార్షికోత్సవ వేడుకలు

అల్వాల్: నేరేడ్‌మెట్‌లో భవన్స్ వివేకానంద కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.జగదీష్ కుమార్, హైదరాబాద్ ఐఐఎంఆర్ డైరెక్టర్ తారా సత్యవతిలు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ బాల్యం నుంచే లక్ష్యాలను ఏర్పర్చుకోవాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు మానవీయ విలువలు బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రూప్ కెప్టెన్ రమణయ్య, చైర్మన్ డి.ప్రభాకర్ రావు, ప్రిన్సిపల్ డాక్టర్ జీఎస్‌వీఆర్‌కె.చౌదరి, ప్రొఫెసర్ జగదీష్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక గ్రంథాలయం ప్రారంభం

మల్కాజిగిరి: సీఫెల్ కాలనీలోని సిద్ధివినాయక దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక గ్రంథాలయాన్ని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఆకర్షణ ప్రారంభించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ ఆకర్షణకు గ్రంథాలయాల ఏర్పాటు పట్ల ఆసక్తి ఉండటంతో పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక గ్రంథాలయాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రధాన మంత్రి మోదీ సైతం మన్‌కీబాత్‌లో ఆకర్షణను అభినందించారన్నారు. సీఫెల్ కాలనీలో ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి ఆమె తండ్రి సతీష్ షెల్ఫ్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

